## వైద్య పరిజ్ఞానంపై కిమ్స్‌లో జాతీయ సదస్సు



కిమ్స్ ఆసుపత్రిలో వర్క్‌షాపును ప్రారంభిస్తున్న కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

బేగంపేట్, సెప్టెంబర్ 30 : వైద్య పరిజ్ఞానం రోజురోజుకు విస్తృతం అవుతుందని, అన్ని విభాగాల్లోనూ ప్రత్యేకతలు వస్తున్నాయని ఈ తరుణంలో న్యూరో ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ విభాగాలకు ప్రాధాన్యం ఏర్పడిందని కిమ్స్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ భాస్కర్‌రావు అన్నారు. న్యూరో థెరపిస్టులకు ప్రధానంగా రెడియాలజీ పరిజ్ఞానం అత్యంత అవశ్యకంగా మారిందని తెలిపారు. శనివారం సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో రెండురోజులు జరిగే న్యూరో సర్జన్‌లకు, ఫిజిథెరపిస్టులకు నిర్వహించే జాతీయ వర్క్‌షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోగులు కోలుకోవడంలో న్యూరో థెరపిస్టుల పాత్ర కీలకం అన్నారు. ఈ వర్క్‌షాపులో సుమారు 300 మంది వైద్యులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి ..కేసు నమోదు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 30: బాలికను కత్తితో చంపుతామని బెదిరించి గత కొన్ని రోజులుగా లైంగికదాడికి పాల్పడుతున్నారు. బోరబండ పీఎస్ పరిధిలో ఈ అమానవీయ సంఘటన వెలుగు చూసింది. ఇద్దరు కామాంధులు చేసిన అఘాయిత్యం గురించి బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని బోరబండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఠాణా పరిధిలోని ఓ కాలనీలో సదరు బాలిక కుటుంబం నివాసం ఉంటున్నట్లు తెలిసింది.

## అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్‌ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో అంగన్‌వాడీ టీచర్లు.. ఆయనను కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద బడుగు వర్గాల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాలు సేవలందిస్తున్నాయని అన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాలతో కూడిన భోజనాలను, చిన్న పిల్లలకు నెలకు సరిపడ బాలా మృతం ప్యాకెట్లను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి, రాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: స్వామివారి దీవెనలు అందరికి ఉంటాయని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్, సుభాష్‌నగర్‌లోని దేవాలయం, ఓల్ అల్వాల్‌లోని భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ఆయన పూజలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, రాజేష్‌కన్న, వినేశ్‌యాదవ్, నేమూరి శకత్‌గౌడ్, ఢిల్లీ పరమేశ్, శివ పాల్గొన్నారు.

## నేడు మౌలాలిలో ఉచిత వైద్య శిబిరం

గౌతంనగర్, సెప్టెంబర్ 30 : ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి అరుంధతి దవాఖాన అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మౌలాలిలోని బహర్ ఫంక్షన్ హాల్‌లో అరుంధతి దవాఖాన వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు, మల్కాజిగిరి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## ఓఆర్‌ఆర్ ఫేస్- 2 పైపులైన్ పనుల పరిశీలన

కాప్రా: మెట్రోవాటర్ వర్క్స్ సీవరేజ్ బోర్డు ద్వారా రూ.60 కోట్లతో నిర్మిస్తున్న ఓఆర్‌ఆర్ ఫేజ్– 2 పైపులైన్ పనుల్లో భాగంగా శనివారం చిలుకానగర్ డివిజన్‌లోని అబ్దుల్ కలాం విగ్రహం నుంచి చిలుకానగర్ చౌరస్తా వరకు నూతనంగా చేపడుతున్న 8 అంగుళాల వాటర్ పైపులైన్ పనులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్ పర్యవేక్షించారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్
- మైనార్టీలకు చెక్కులు అందజేత



చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,కార్పొరేటర్లు సీ.ఎన్.రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్

వెంగళరావునగర్, సెప్టెంబర్ 30: మైనార్టీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. శనివారం రహ్మత్ నగర్ డివిజన్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం మైనారిటీలకు రూ. 1లక్ష చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..మైనార్టీలకు పూర్తి సబ్సిడీ పై రూ.లక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు. బీసీలకు రూ.లక్ష ఇస్తున్నామని అన్నారు. ముస్లిం మైనారిటీలకు పూర్తి సబ్సిడీతో సాయం అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. ముస్లిం ప్రజలకు మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీ.ఎన్.రెడ్డి,యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు అప్పుఖాన్,నీజర్, సంజీవ, కృష్ణమోహన్,నాయకులు తన్నుఖాన్, ఫయాజ్, విజయ్‌సింహ, సర్దార్, షరీ ఫ్, సిరాజ్, జబ్బార్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

**వెంగళరావునగర్‌లో కుట్టు మిషన్లు పంపిణీ**

మైనార్టీ సంక్షేమ పథకంలో భాగంగా వెంగళరావునగర్ డివిజన్‌లో ముస్లిం, సిక్కు మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు. అదే విధంగా వారికి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జీటీఎస్ చైర్మన్ చిన్న రమేశ్, శ్యామ్‌రావు, ఆంజనేయులు, సురేశ్, సత్యనారాయణ, జహంగీర్, ఖలీల్, రషీద్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్ చట్టాన్ని అమలు చేస్తాం



గాంధీ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 30: యాంటీ ర్యాగింగ్ చట్టం ప్రకారం కఠిన నిబంధనలు అమలు చేస్తామని గాంధీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.కృష్ణమోహన్ అన్నారు. శనివారం కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, స్థానిక మీడియా ప్రతినిధి సీనియర్ జర్నలిస్టు కే.శ్రీనివాస్ హాజరయ్యారు. డాక్టర్ ఎన్.కృష్ణమోహన్ మాట్లాడుతూ.. కళాశాలలో ర్యాగింగ్ నిరోధించడానికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఎంసీ రూపొందించిన చట్టాలను అమలు చేయాలని తీర్మానించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతో కష్టపడి చదివి, మెరిట్ సాధించి ఇక్కడ సీటు సంపాదించుకున్న పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించడానికి వస్తారని, వారితో స్నేహంగా ఉండి ఆదర్శంగా నిలవాలని సీనియర్లను కోరుతున్నామని ఆయన అన్నారు. ర్యాగింగ్‌కు గురైన వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఐఏఎఫ్ మూడో అతిపెద్ద వైమానిక దళం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వైమానిక దళంగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవతరించిందని ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) జనక్ కపూర్ అన్నారు. భారత వైమానిక దళ 91వ వార్షికోత్సవాన్ని సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్‌ఫేర్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జనక్ కపూర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 1932 నుంచి భారత వైమానిక దళం యుద్ధ సమయాల్లో కీలక పాత్ర పోషించదని తెలిపారు. దేశంలోనూ, విదేశాల్లోనూ విపత్తులు, యుద్ధాల వేళ ప్రజలకు విశేష సేవలందించిందని వెల్లడించారు. యువ ఫ్లయింగ్ ఆఫీసర్లు ‘టచ్ ది స్కై విత్ గ్లోరీ’ నినాదంతో ముందుకు దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఏఎఫ్ ఉన్నతాధికారులు, ఫ్లయింగ్ ఆఫీసర్లు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన లడ్డుల వేలంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈమేరకు నాచారంలోని శాంతిగార్డెన్స్‌లో గణపతి లడ్డును రూ.6 లక్షలకు రాజ సుబ్రమణ్యం వేలం పాటలో పొందారు. అనంతరం గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఊరేగింపు చేపట్టి, నిమజ్జనం చేశారు.

**–ఉప్పల్, సెప్టెంబర్ 30**

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి




జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు

రామంతాపూర్, సెప్టెంబర్ 30 : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరు తూ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు శనివారం జోన ల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..రామంతాపూర్ డివిజన్‌లో వివేక్‌నగర్ మెయిన్ రోడ్డునుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వరకు సీసీ రోడ్డు వేయాలని, దోభీ ఘాట్ నుంచి రాజేంద్రనగర్ వరకు సీసీ రోడ్డు, ఈస్ట్ శ్రీనివాస్‌పురం వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని కమినర్‌ను కోరారు. రాం శంకర్‌నగర్, ఈస్ట్ శ్రీనివాస్‌లో స్ట్రామ్ వాటర్ పోయేందుకు డ్రైన్‌లైన్ మంజూరు చేయాలన్నారు. భరత్‌నగర్ లో మనస్వీ మెడికల్ స్టోర్ నుంచి జీడీ బేకరీ వరకు వీడీసీసీ రోడ్డు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె పేర్కొన్నారు.